మాట్లాడుతున్న రామగుండం సీపీ శ్రీనివాసులు

లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం కావాలి

ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలి: సీపీ ఎం శ్రీనివాసులు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 5: లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధం కావాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాసులు అన్నారు. రామగుండం పోలీసు కమిషనరేట్ పధిలోని పోలీస్ అధికారులు, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా శాఖల అధికారులకు నిర్వహించిన సమన్వయ సమావేశంలో సీపీ మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అందరూ చూడాలన్నారు. ఎన్నికల నియమావళిపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ తర్వాత ఈవీఎం భద్రత, ఈవీఎం స్ట్రాంగ్ గదుల భద్రతపై సీపీ సమీక్షించారు. ఎన్నికల కమిషన్ నిర్దేంచిన నిబంధలనల ప్రకారం ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని తెలిపారు. సీఐ, ఎస్ఐలు తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్‌లను సందర్శించి ఎన్నికల నిర్వహణ పరికరాల తరలింపు రూట్ చెక్ చేసుకోవాలన్నారు. అ ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఐడీ లిక్కర్, గంజాయి, పీడీఎస్ రైస్ అక్రమ రవాణా, నిల్వలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఇదివరకు జరిగిన ఎన్నికల సమయంలో సమస్యలను సృష్టించిన వారిపై నిఘా పెట్టి వారిని బైండోవర్ చేయాలన్నారు. పోలీస్టేషన్‌ల పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. ఇక్కడ పెద్దపల్లి, మంచిర్యాల్ డీసీపీలు చేతన, అశోక్‌కుమార్, ఏసీపీలు ఎం రమేశ్, జీ కృష్ణ, ఆర్ ప్రకాశ్, వెంకటేశ్వర్లు, రవికుమార్, రాఘవేంద్రరావు, మల్లారెడ్డి, ఆర్డివోలు హరికృష్ణ, వీ రమేశ్, హనుమా నాయక్, అసిస్టెంట్ కమిషనర్ టీ రాజలింగు, ఎస్‌పీసీ పీ చంద్రకళ, ఆర్డివో రంగారావు, డీటీవో సంతోశ్‌కుమార్, ఎంవీఐ శ్రీనివాస్, తాహశీల్దార్లు, సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

కమాన్‌పూర్, మార్చి 5: శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేసే కర్తవ్యం పోలీసుల గురుతర బాధ్యత అని గోదావరిఖని టూటౌన్ సీఐ రవీందర్ అన్నారు. సీఐగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంగళవారం మొదటిసారిగా పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఇటీవలే గోదావరిఖని టూటౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఇక్కడ గ్రామాల్లోని ప్రజలతో మమేకమవుతూ శాంతి భద్రతల పరిరక్షణలో మా పోలీసు సిబ్బంది క్రియాశీలక బాధ్యతలు నిర్వహిస్తారన్నారు. ఆన్‌లైన్ మోసాలు, అసాంఘిక కార్యకలాపాల నివారణకు ప్రత్యేకంగా అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు ప్రజల్లో చైతన్యం నింపే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఠాణాలోని రికార్డులను పరిశీలించారు. పోలీసుస్టేషన్ ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కేసులకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని సూచించారు. అంతకు ముందు గుండారంలోని ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఎస్ఐ చంద్రశేఖర్, ఏఎస్ఐ బాలాజీ, హెడ్ కానిస్టేబుళ్లు, సిబ్బంది ఉన్నారు.

అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు

కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, మార్చి5: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హెడ్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్‌వేర్‌లో వివరాల నమోదుపై కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి నుంచి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ పాల్గొన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, ప్రజాపాలన సాఫ్ట్ వేర్ ద్వారా లబ్ధిదారుల వివరాల నమోదు, అర్హులకు గ్యారెంటీ పథకాలు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ పలు సూచనలు చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఆయా మండలాల్లోని ఎండీపీవో, మున్సిపల్ కార్యాలయాల్లో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను

వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్

ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజా పాలన దరఖాస్తు సమయంలో వివరాలు సరిగా నమోదు చేసుకోని వారు ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో కే నరేందర్, డీపీవో ఆర్ఏఎస్‌పీ లత, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఈడీఎం కవిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు మూసివేయాలి

జిల్లాలో ఎక్కడా మద్యం బెల్ట్ షాపు ఉండొద్దని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బందికి సూచించారు. బెల్ట్ షాపుల నిర్వాకులపై కఠినంగా వ్యవరించాలని, ఎక్సైజ్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వెంటనే వాటిని మూసి వేయించాలని ఆదేశించారు. కలెక్టరేట్‌ని తన క్యాంపు కార్యాలయంలో బెల్ట్ షాపులు మూసివేతపై సంబంధిత అబ్కారి శాఖ అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అక్రమ మద్యం అమ్మకాల దుకాణాలను గుర్తించి వాటిని వెంటనే మూసివేయాలని, నిర్వాహకులపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసులు బుక్ చేయాలని సూచించారు. ప్రతి వైన్ షాప్‌కు కేటాయించే మద్యం స్టాక్ వివరాలు నిరంతరం పరిశీలించాలన్నారు. బెల్ట్ షాపుల నిర్మూలన పట్ల అలసత్వం వహిస్తే అధికారులపై సైతం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, ఎక్సైజ్ సీఐలు శిరీష, మంగమ్మ, గురునాథ్, రాకేశ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

పూజలు చేస్తున్న అర్చకులు

ఓదెల, మార్చి 5: ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు వేడుకలు ఘనంగా జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలి రోజు వేదపండితులు దూపం వీరభద్రయ్య, భవానీప్రసాద్, పంచాక్షరి పలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఈవో బొడ్క సదయ్య, ధర్మకర్తలు ఆరెల్లి మొండయ్యగౌడ్, బత్తుల రమేశ్, కనికిరెడ్డి సతీశ్, మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, రాపర్తి మల్లేశ్‌గౌడ్, దాసరి రాజన్న, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రత్యేక అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వామి వారి కల్యాణోత్సవం..

బుధవారం ఉదయం 10.45గంటలకు మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులు ఉదయం 8గంటలకే ఆలయానికి చేరుకోవాలని కోరారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. కల్యాణ వేదికతో పాటు భక్తులు కూర్చోవడానికి, తిలకించడానికి ఇనుప జాలీలు కట్టారు. పూజలను వీక్షించడానికి అన్ని సౌకర్యాలు కల్పించారు. ఎమ్మెల్యే విజయమరణారావు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

నేడు రైతులకు అవగాహన

పెద్దపల్లి, మార్చి5: ఈనెల 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి మంగళవారం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ముందస్తుగా ఒక రైతు వేదిక ఎంపిక చేసి అందులో వీడియో కాన్ఫరెన్స్ సెట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని మంథని నియోజకవర్గంలో గుండారం, రామగుండంలో ఎల్కలపల్లి, పెద్దపల్లి నియోజక వర్గంలో కాట్నపల్లి రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. దృశ్య, శ్రవణ విధానంతో రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వారానికి రెండు సార్లు వీసీ నిర్వహించి అవగాహన కల్పించనున్నట్లు వివరించారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

సుల్తానాబాద్ రూరల్, మార్చి 5: గర్రెపల్లి ఆదర్శ పాఠశాలలో 2024-25కు గాను ఆరు నుంచి పదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు గడువును మార్చి 11 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ రఘు నాథ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఆరో తరగతిలో 100సీట్లకు గాను, 7వ, 9వ, 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవా లని కోరారు. ఆసక్తి గల విద్యార్థులు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

స్వీట్లు తినిపించుకుంటన్న బీఆర్ఎస్ నాయకులు

కొప్పులను గెలిపించుకుంటాం: బీఆర్ఎస్

ధర్మారం, మార్చి5: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి ఎంపీగా గెలిపించుకుంటామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. తెలంగాణ తొలి సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌ను ప్రకటించడంపై ఆ పార్టీ నాయకులు మంగళవారం సంబురాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధినేతకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ధర్మారం ఎంపీటీసీ తుమ్మల రాంబాబు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, నాయకులు పూ స్కురు జితేందర్ రావు, పూస్కురు రామారావు, పాకాల రాజయ్య, పాక వెంకటేశం, ఆవుల లత, మోకెనపల్లి రాజమ్మ ,అయిత వెంకటస్వామి, కూరపాటి శ్రీని వాస్, దేవి నళినీకాంత్, భారత స్వామి, దేవి రాజేందర్, ఎండీ ఆజాం, కాంపల్లి రాజయ్య పాల్గొన్నారు

కొప్పుల ఈశ్వర్‌కే మా మద్దతు

కోల్‌సిటీ, మార్చి 5: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వాసంపెల్లి ఆనంద్‌బాబు ప్రకటించారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా కొప్పుల ఎన్నో సేవలందించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ స్థానికుడైన కొప్పుల ఈశ్వర్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడం శుభ పరిణామమని పేర్కొన్నారు.

న్యాయ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

పెద్దపల్లి, మార్చి5: లాయర్లు న్యాయచట్టాలు, రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలని హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జీ చంద్రయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో హైకోర్టు మరో విశ్రాంత న్యాయమూర్తి పీఎస్ నారాయణ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డీ హేమంత్ కుమార్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చదువుకొని విజ్ఞానవంతులు కావాలని ఆకాంక్షించారు. దేశం అభివృద్ధి చెందడమంటే ప్రజల జీవన విధానంలో మార్పు రావడమని చెప్పారు. దేశంలోని వనరులను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తానని పేర్కొన్నారు. ఇక్కడ న్యాయవాదులు మేకల మల్లేశం యాదవ్, వాసు, మూర్తి, రమేశ్ పాల్గొన్నారు.

'ఖని' చౌరస్తాలో మహిళ శాంతియుత దీక్ష

కోల్‌సిటీ, మార్చి 5: ఒకటి కాదు.. రెండు కాదు... రూ.7లక్షలు అప్పు తీసుకొని తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నాడంటూ గోదావరిఖని అడ్డగుంటపల్లికి చెందిన తీగల మల్లీశ్వరి అనే మహిళ రోడ్డెక్కి గోడు వెళ్లబోసుకుంది. న్యాయం కోసం మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బైఠాయించింది. విషయం తెలుసుకున్న హ్యూమన్ రైట్స్, మహిళా సంఘాల సభ్యులు ఆమెకు మద్దతుగా శాంతియుతంగా దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ప్రతినిధి శిరిన్, కర్నాటి సీతక్క అడ్డగుంటపల్లికి చెందిన తీగల మల్లేశ్వర్-రాజేశం దంపతులు మూడేండ్ల క్రితం అదే కాలనీకి చెందిన శ్రావణ్ గౌడ్‌కు రూ.7లక్షల వరకు అప్పు ఇచ్చారు. కొంత కాలం తర్వాత తీసుకొన్న అప్పు చెల్లించాలని అడిగితే రేపుమాపు అంటూ దాట వేస్తున్నాడనీ, బాధిత కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. పోలీస్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని బాధిత మహిళకు న్యాయం చేసే దా దీక్ష విరమించబోమని అక్కడే భీష్మించుకొని కూర్చున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ దీక్షలో పలువురు మహిళా సంఘం సభ్యురాళ్లు పాల్గొన్నారు.

కొండయ్యగౌడ్ ఇక లేడు

సుల్తానాబాద్‌రూరల్,(ఎలిగేడు)మార్చి 5: విప్లవ యోధుడు సీపీఐ నేత బుర్ర కొండయ్య గౌడ్ (86) సోమవారం తెల్లవారుజామున ఆయన నివాసంలో కన్నుమూశారు. ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బుర్ర కొండయ్య గౌడ్(86) చిన్ననాటి నుంచి సీపీఐ కార్యకర్తగా, జిల్లా, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వివిధ హోదాల్లో పని చేశారు. ఎలిగేడులో దేశాయ్ భూములను ఎస్సీలకు పంచడంలో అలుపెరగని పోరా టం చేసి విజయం సాధించారు. అప్పటి నుంచి ఉమ్మడి కరీం నగర్ జిల్లాలో ఎక్కడ భూ పోరాటం జరిగిన బుర్ర కొండయ్య తన మార్కు పోరాటాన్ని చూపించేవారు. గీత కార్మికుల సంక్షేమం కోసం గౌడ జన హక్కుల పోరాట సమితిని స్థాపించి రాష్ట్ర అధ్యక్షుడిగా గీత కార్మికుల సంక్షేమానికి పాటుపడ్డారు. పలువురు ఆయన పార్థివ దేహంపై ఎర్ర జెండా కప్పి నివాళుల ర్పించారు. నాయకులు కవ్వంపల్లి స్వామి, తాళ్లపల్లి లక్ష్మణ్, బోయిని అశోక్, జారిగి సత్యనారాయణ గౌడ్, పైడిపల్లి రాజు గౌడ్, చంద్రమౌళి, విజయ భాస్కర్, కొండయ్య కొడుకులు బుర్ర జగదీశ్వర్ గౌడ్, వీరస్వామి గౌడ్, ఆంజనేయులు గౌడ్‌లతో పాటు గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

అధికారుల నిర్వాకం.. డ్రైవర్ పాలిట శాపం

ముత్తారం, మార్చి5: టీఎస్ ఎండీసీ అధికారుల నిర్వాకంతో ఇటు లారీ డ్రైవర్లు, అటు వాహనదారుల పాలిట శాపంగ మారింది. టీఎస్ ఎండీసీ ఆధ్వర్యంలో ఓడేడు, ముత్తారం మానేరు వద్ద ఇసుక రీచ్‌లు నిర్వహిస్తున్నారు. అయితే ప్రభుత్వం ఓత్తిడో, మరి అధికారుల నిర్వాకమో రోజురోజుకు 5 నుంచి 6 వేల క్వాంటిటీ పెట్టడంతో అధిక సంఖ్యలో లారీలు రావడం, ఇసుకను తరలించేందుకు లోడింగ్ అనుకున్న సమయానికి జరగకపోవడంతో లారీలు అధిక సంఖ్యలో అక్కడే నిలుస్తున్నాయి. దీంతో రోడ్ పై వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది. లోడింగ్ కోసం వస్తే 2 నుంచి 5 రోజులు పడుతుందని భోజనం, నీళ్లు దొరకడం కష్టంగా మారిందని లారీల డ్రైవర్లు అవేదన వ్యక్తం చేస్తున్నారు. టీఎస్ ఎండీసీ అధికారులు క్వారీల వద్ద ఎన్ని లారీలు అందుబాటులో ఉన్నాయో తెలుసుకొని, అంత మేరకే క్వాంటిటీ పెట్టాలని అప్పుడే లారీ డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.

శివరాత్రి జాతరకు ప్రత్యేక బస్సులు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 5: శివరాత్రి జాతరను పురస్కరించుకొని ఈ నెల 7,8,9 తేదిల్లో గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ నుంచి కాళేశ్వరం, వేలాల జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం నాగభూషణం తెలిపారు. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ప్రత్యేక బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

' ఉపాధి' పనుల పరిశీలన

కమాన్‌పూర్, మార్చి 5: జూలపల్లిలో ఉపాధి హామీ పనులను డీఆర్డీవో రవీందర్ మంగళవారం పరిశీలించారు. మొదటి సారిగా మండలానికి వచ్చిన డీఆర్డీవోకు ఏపీవో లావణ్య, సిబ్బంది పుష్పగుచ్ఛాలలు అందించి స్వాగతం పలికారు. పని ప్రదేశంలో పని చేసే వారికే హాజరు వేసే విధంగా మేట్లు వ్యవహరించాలని సూచించారు. ఏపీడీ సత్యనారాయణ, కార్యదర్శి వెంకట రమణ, టీఏ సుమలత, జేఈ కృష్ణమూర్తిల పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

CHANGE OF NAME

★I, SYEDA ASHRAFUNNISA MASSARRAT, W/o. Syed Mohiuddin Quadri, Resident of H.No. 1-1-5, Shahsab Street of Karimnagar Town and District, Telangana, India. Changed My Name from SYEDA ASHRAFUNNISA to SYEDA ASHRAFUNNISA MASSARRAT.
NT-319985

★We PEDDAMALA RAVI & SUJATHA, R/o. 8-61, Gudem, Mustabad, Rajanna Sircilla, TS, have Changed My Son's Name from PEDDAMALA AYAAN to PEDDAMALA VEDANSH.
NT-328075

★I, MANDALA SHIRISHA, R/o. 1-161, Kothapally, Karimnagar, TS, have Changed My Name as MANDLA SHIRISHA REDDY, W/o. Mandala Chakradhar Reddy.
NT-328075

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

గుర్తింపు పత్రాలు ఇవ్వకుంటే ఆందోళనలు

గోదావరిఖని, మార్చి 5: సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచి రెండు నెలలవుతుఉన్నా సంఘాలకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా యాజమాన్యం, కేంద్ర కార్మిక శాఖ దోబూచులాడుతున్నాయని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు.వెంటనే గుర్తింపు సంఘాలకు పత్రాలు ఇవ్వాలని లేకుంటే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. మంగళవారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఆర్జీ-1 బ్రాంచి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు పత్రాలు ఇవ్వకపోవడంతో స్ట్రక్చర్ జేసీసీ సమావేశాలు యాజమాన్యం జరపడం లేదని ఆయన ఆరోపించారు. గుర్తింపు పత్రాలు ఇవ్వాలని సింగరేణికి చీఫ్ లేబర్ కమిషనర్‌కు లేఖలు రాసినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోచం, సోహెల్, ఆకునూరి శంకరయ్య, లక్ష్మీనారాయణ, దేవేందర్ రెడ్డి, మహేందర్ రావు, బండారి శ్రీనివాస్, తోడుపునూరి రమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహేందర్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

కోల్‌సిటీ, మార్చి 5: పద్మశాలీలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి ప్రజా క్షేత్రంలో ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని రామగుండం పద్మశాలీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిప్ప రాజేశం, ఆడెపు శంకర్, నాయకులు అడిచర్ల నంబయ్య, మాటేటి శంకర్, మోర శ్రీనివాస్, కొండ సంపత్ డిమాండ్ చేశారు. బతుకమ్మ చీరల ఉపాధి పోయి వీధి వ్యాపారం చేసుకుంటున్న ఓ పద్మశాలిని చూసి అసభ్య పదజాలంతో చేసిన వ్యాఖ్యలను పద్మశాలీ సమాజం క్షమించదన్నారు. సిరిసిల్ల నేతన్నలను కించపరుస్తూ మాట్లాడిన కేకే మహేందర్‌రెడ్డిని యావత్ పద్మశాలీ సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుందన్నారు. ఇప్పటికైనా బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే పద్మశాలీల ఆగ్రహంకు గురిగాక తప్పదన్నారు.

11 వేడుకలు

రామగిరి, మార్చి 5: ఈనెల 11న స్థానిక కమ్యూనిటీ హాలులో సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలో ఈనెల 11న మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దామని ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు ఎన్ అలివేణి సుధాకర్ రావు, ఏపీఏ జీఎం సతీమణి కే విజయలక్ష్మీవెంకటేశ్వర్లు తెలిపారు. సెంటినరీకాలనీ సేవాభవన్‌లో సేవా సభ్యులతో మహిళా దినోత్సవం ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 11న స్థానిక కమ్యూనిటీ హాలులో ఉదయం 10 గంటలకు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి మహిళా ఉద్యోగులు, సేవా సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఎం ముప్పిడి రవీందర్ రెడ్డి, కో-ఆర్డినేటింగ్ గుర్రం శ్రీహరి, సేవా కార్యదర్శి మల్లీశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, రాయమల్లు, సభ్యులు పాల్గొన్నారు.

విజ్ఞాన మేళా ప్రారంభం

ధర్మారం, మార్చి 5 : మండల కేంద్రంలోని సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ విజ్ఞాన మేళాను డీఈవో మాధవి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమా న్యాన్ని అభినందించారు . పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి, కరస్పాండెంట్ జైన సురేశ్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ తోటల పరిశీలన

రామగిరి, మార్చి 5: కల్వచర్లకు చెందిన తోట శంకర్ సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటలను హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, ఆయిల్ ఫామ్ ఆఫీసర్స్ అనిల్, ప్రితం పరిశీలించారు. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని వినియోగించుకొని రాబడి పొందాలని కోరారు.

మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వర్లు

సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్‌లు పెడితే చర్యలు

మంథని, మార్చి 5: సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టే వారిపై చర్యలు తీసుకుంటామని మంథని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంథనిలోని సర్కిల్ కార్యాలయంలో ఎస్ఐ వెంకటకృష్ణతో కలిసి మంగళవారం సీఐ మాట్లాడారు. కొంత మంది వ్యక్తులు సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఇరువర్గాల మధ్య ఘర్షణలు తలెత్తేలా తప్పుడు పోస్టులు పెడుతున్నారన్నారు. వీటిపై తాము ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని స్పష్టం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడంతో పాటు జైలు శిక్ష పడేలా చూస్తామన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. మంథనితో పాటు సర్కిల్ పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి మండలాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా తమ దృష్టికి తీసుకు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోలీసులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందిస్తారన్నారు.

అమ్మ కళ్లు సజీవం...

కోల్‌సిటీ, మార్చి 5: రోడ్డు ప్రమాదంలో గాయపడి చనిపోయినా... ఆమె కళ్లు మాత్రం సజీవంగానే ఉన్నాయి. మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించాయి. గోదావరిఖని విజయ్‌నగర్‌కు చెందిన గుండేటి యశోద (61) ఈనెల 2న రోడ్డు ప్రమాదానికి గురై దవాఖానలో చికిత్స పొందుతూ మంగళ